RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి65 పేజీలు 04 మంగళవారం19 ఆగస్టు 2025

# బీసీ రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్నది బీజేపీనే

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని, బిసి రిజర్వేషన్లలో మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని సూచించారు. అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ లో ముస్లింలకు బిసి రిజర్వేషన్లను మోడీ తొలగించగలరా అని ప్రశ్నించారు. ముస్లిం వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బిసి రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం. బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు. ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు అని తెలియజేశారు.





# తిరువనంతపురంలో సీనియర్ జర్నలిస్ట్ ల సభ

మన సాక్షి గొంతుక డెస్క్ దేశంలో మొదటిసారిగా సీనియర్ జర్నలిస్టుల జాతీయ మహాసభ ఆగస్టు 19 నుంచి 21, 2025 వరకు తిరువనంతపురంలో జరుగనుంది. పెన్షన్ పరంగా రాష్ట్రాల మధ్య ఉన్న అసమానతల దృష్ట్యా, అన్ని రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులకు సమానంగా జాతీయ పెన్షన్ పథకం కల్పించాలని, ఇప్పటివరకూ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయని రాష్ట్రాలలో కూడా ఈ పథకం అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతూ ఈ మహాసభలో తీర్మానం చేయనున్నారు



# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

మన సాక్షి గొంతుక డెస్క్ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది.ప్రభావంతో రానున్న 12 గంటల్లో అది వాయుగుండగా మారే అవకాశం ఉందని భారతవాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఈ వాయుగుండం మంగళవారానికి దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది



# భారతీయ సినిమా నిర్మాణ కేంద్రంగా హైదరాబాద్..

మన సాక్షి గొంతుక డెస్క్ భారతీయ నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్ ను నిలపాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలుగు రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతనందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు




# నిరుపేద మహిళలకు రూ.11 వేలు

మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్లో ఈ పథకం ద్వారా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా సాయం అందించనుంది. 11వేల రూపాయల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది. . ఈ డబ్బులతో పిల్లలకు పోషకాహారం సైతం అందించవచ్చు. టీకాలు సైతం వేయించవచ్చు. ప్రస్తుతం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు ఈ పథకం నిర్వహణను వైద్య ఆరోగ్యశాఖ చూసేది. ఇకపై నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖ చూడనుంది.

# అభివృద్ధి ప్రచారం బాధ్యత మీదే..

## సోషల్ మీడియా వారియర్లను ఆదుకుంటాం....



మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.రెండు నియోజకవర్గాలలో దవాఖానలు, రోడ్లు, సాగు నీరు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, వాట్సాప్‌లలో పోస్టులు పొందుపర్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా సోషల్ మీడియా వారియర్లు కృషి చేయాలన్నారు. నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా చేస్తామని భరోసా ఇచ్చారు.



# ఎన్డీఏ కూటమికి జగన్ సపోర్ట్!

మన సాక్షి గొంతుక డెస్క్ వైసీపీ అధినేత జగన్ ఎన్డీఏ కూటమి కి మద్దతు ప్రకటించారు.త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాధాకృష్ణన్ కు సపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సహకరించాలని ఈ రోజు ఉదయం జగన్కు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేశారు. రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు మద్దతు ఇవ్వాలని ఎన్డీఏ విజ్ఞప్తి చేశారు. దీంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.



## నామినేటెడ్ పోస్టు వికలాంగులకు కేటాయించాలి...

ఖిల్లా ఘనపూర్ మండల్. ఆగస్టు 18(మనసాక్షి గొంతుక :)ఎన్ పి ఆర్డీ ఇండియా వికలాంగుల సదస్సు లో భాగంగా ప్రజా స్వామ్యం లో భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నామినేటెడ్ పోస్టు వికలాంగులకు కల్పిస్తూ ప్రభుత్వం చే ఇస్తున్నటు వంటి మీ సేవ రేషన్ డీలార్లు ప్రభుత్వ కాంట్రాక్టు దివ్యంగులకు కల్పించాలనే అంశం పైమాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం లో జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ గారు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ షఫీ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి గారు పాల్గొన్నారు..

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి




మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//వరంగల్ బహిరంగ సభ కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 ఆగస్టు న అంబేద్కర్ భవన్, వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. వేదిక జిల్లా కన్వీనర్, సమన్వయ కర్త ముడి మడుగుల మల్లన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శినక్క నారాయణ రావు హాజరై మాట్లాడుతూమధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1/70యాక్ట్ , అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టం,గ్రామసభ తీర్మానాలు అమలుపరచాలని, ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు.ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పొరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద ప్రజలందరిదని తెలియజేస్తూ ఆగస్టు 24వ తేదీ అంబేద్కర్ భవన్, హనుమకొండలో(వరంగల్) ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనంకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఆదివాసీ హక్కుల కార్యకర్తలు సోనీ సోరీ, బేలబాటియా ,రమణా లక్ష్మయ్య, గోడెం గణేష్ ,అదేవిధంగా పౌర హక్కుల సంఘాల నాయకులు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ నారాయణరావు, ప్రొఫెసర్ హరగోపాల్ , ప్రొ: డి నరసింహారెడ్డి, ప్రొ: కే వెంకట్ నారాయణ (ఆర్ ఇ టి డి),కే ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూర అభినవ్ అదేవిధంగా తెలంగాణలో ఉన్నటువంటి వామపక్ష పార్టీల నాయకులు జాన్ వెస్లీ ,చలపతిరావు, కూనమునేని సాంబశివరావు , పోటు రంగారావు, మల్లేపల్లి ప్రభాకర్, కె విశ్వనాథ్ పాటు దేశంలో ఉన్న ప్రముఖులంతా పాల్గొంటారు కావున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు,మహిళా దళిత సంఘాల అందరు కూడా పాల్గొని ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పిడిఎం రాష్ట్ర నాయకులు చంద్ర మౌళి,రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, వేదిక రాష్ట్ర కో కన్వీనర్ మార్వాడీ సుదర్శన్, వేదిక కో కన్వీనర్ లు కట్టా విశ్వనాథ్, రత్నకుమార్, గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు, బొడ్డుపల్లి రవి,జిందం ప్రసాద్, వై. లెనిన్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల రాజన్న, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, నారా వినోద్,బండారి రాజలింగు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండను కంపించిన గౌడ సింహం!




మన సాక్షి గొంతుక. శంషాబాద్శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..పాలకుల నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదిరించి, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోట సహా తెలంగాణలో 32 కోటలను జయించి, బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన మహా వీరుడు ఆయనే. పాపన్న గౌడ్ పోరాటం, సేవలు శాశ్వతం %-% తరతరాలకు స్ఫూర్తి" అని అన్నారు.జయంతి కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహా గౌడ్, కుమార్ గౌడ్, సాత్విక్ గౌడ్తో పాటు గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గండీడ్‌లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్: గండీడ్ మండలంలోని వెన్నచెడు గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం అధ్యక్షులు కోడూరు దస్తాయ గౌడ్ మరియు గౌడ సొసైటీ సంఘం అధ్యక్షులు చంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప బహుజన విప్లవకారుడని, 17వ శతాబ్దంలో కుల, మత, జాతి, వర్గ భేదాలు లేని సమాజం కోసం పోరాడిన యోధుడని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. 350 ఏళ్ల క్రితం స్వీయ సైన్యంతో దక్కన్ బహుజనుల సంక్షేమ బాధ్యతను తీసుకొని, తొలి బహుజన రాజస్థాపన చేసిన గొప్ప వీరుడని పేర్కొన్నారు. ఆయన మొగల్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సాహసం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి యువతకు ఆదర్శమని వక్తలు అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు జి. పుల్లారెడ్డి, అనంత లక్ష్మారెడ్డి, బోయిన గోపాల్, మాజీ పిఎసిహెచ్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆశన్న గౌడ్, బిజెపి వైస్ ప్రెసిడెంట్ మల్కయ్య, సాయిరాం సేవా సమితి సభ్యుడు దోమ పులేందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గుర్రాల చెన్నయ్యతో పాటు వివిధ సంఘాల నాయకులు, యువజనులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారుడి వివాహం



శంషాబాద్, ఆగస్టు 18 (మన సాక్షి గొంతుక):షాద్‌నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కుమారుడు శ్రీమంత్ రెడ్డి %-% పావని రెడ్డి వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని క్లాసిక్ 3 కన్వెన్షన్ హాల్ ఈ ఘన వేడుకకు వేదికైంది. ప్రముఖుల హాజరుతో ప్రత్యేకత ఈ వేడుకకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ వర్గాల నాయకులు హాజరయ్యారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, యూఎస్ పాండు, ఆర్. రవీందర్ గౌడ్ తదితరులు ఈ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం పలువురు ప్రముఖులను పాలమూరు ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుక ఘనతను మరింత పెంచారు.



## గువ్వల వొళ్ళు దగ్గర పెట్టుకోవాలి ?

శంషాబాద్, ఆగస్టు 19 (మన సాక్షి గొంతుక):బీఆర్ఎస్ పార్టీ అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అలాగే పార్టీ కీలక నేత, మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పై గువ్వల బాల్‌రాజ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఉద్యమ నేతలు తీవ్రంగా ఖండించారు. శంషాబాద్‌లోని షాపూర్‌లో భాజపా శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సందర్భంగా గువ్వల చేసిన విమర్శలు చౌకబారు రాజకీయాలకు నిదర్శనం అని వారు మండిపడ్డారు.ఉద్యమనేత రాచమల్ల జయసింహా, గుంటి చరణ్, చిన్నగండు రాజేందర్, రాచమల్ల రమేష్ లు మీడియాతో మాట్లాడుతూ "గువ్వల బాల్‌రాజ్‌కు రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ పైన విమర్శించడం కృతఘ్నత. వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన డాక్టర్ ప్రవీణ్ కుమార్‌పై పిచ్చికూతలు కూయే స్థాయి ఆయనకు లేదు" అని అన్నారు.? తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే ?ప్రవీణ్ కుమార్ పైన లేనిపోని ఆరోపణలు చేస్తే గువ్వల తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.సొంత ప్రయోజనాల కోసం మాత్రమే భాజపాలో చేరారని, చేతనైన రాజకీయాలు చేసుకోవాలని కానీ చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు.? జాతిని వాడుకుని ఎదిగి%ౌ% ఇప్పుడు వదిలేశారు ?"జాతి పేరుతో ఎదిగిన గువ్వల%ౌ% ఈ రోజు అదే జాతిని, పార్టీని వదిలి ఒంటరిగా మిగిలిపోయారు. మోదీ మోచేతి నీళ్లు తాగేందుకే పార్టీ మార్చుకున్నారు. తెలంగాణ ప్రజలే త్వరలో గుణపాఠం చెబుతారు" అని ఉద్యమ నేతలు గట్టిగా హెచ్చరించారు.

## పాలకులను గడగడలాడించిన ధీరుడు ?



నందిగామ, ఆగస్టు 18 (మన సాక్షి గొంతుక):తెలుగు తొలి విప్లవ వీరుడు, బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ"పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వం అర్పించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం. ఆయన నిరంకుశ పాలనను ఎదురొడ్డి సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేశారు. తెలంగాణలో పాపన్న పుట్టడం మన గర్వకారణం" అని అన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నేతలు, బీసీ నాయకులు పాల్గొని "జై సర్వాయి పాపన్న గౌడ్ %-% జై తెలంగాణ" అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదయ్య, రాములు, కృష్ణయ్య, నరసింహ, కుమార్, వెంకటేష్, మహేష్, శ్రీధర్, రాజు, అంజయ్య, సత్తయ్య, భద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఏడిఈ కి అభినందనల వెల్లువ.





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని (2024- 25 సంవత్సరానికి గాను) విద్యుత్ శాఖ టిజిఎస్పీడీసీఎల్ కంపెనీ స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఏడిఈ గా ప్రశంస పురస్కారాన్ని అందుకున్న మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం అనురాధను సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు సెక్షన్ల ఏఈ లు అభినందిస్తూ,ఘనంగా సన్మానించి,జ్ఞాపికను అందజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో మధిర పట్టణ,రూరల్,ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల ఏఈలు ఎస్ అనిల్ కుమార్,ఎస్ మైతిలి,జి అనూష,బి గణేష్లతో పాటు సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ సాయితేజ మరియు శ్రీధర్ పాల్గొన్నారు.



## ఉత్తమ తహసీల్దారుగా ప్రశంస పత్రం అందుకున్న బోనకల్ తహసీల్దార్ మద్దెల రమాదేవి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం తాహసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన గతంలో అనేకచోట్ల తాసిల్దారిగా చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలు ఏ సమస్యపై వచ్చిన తక్షణమే వాటిని పరిష్కరించాలని ఉద్దేశంతో తన సిబ్బందితో సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కారం చేయాలని నిబద్ధత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఏకార్యక్రమమైనా తనవంతుగా ప్రజలకు సేవలు అందిస్తున్న బోనకల్ తాహసిల్దార్ రమాదేవికి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ రమాదేవికి ప్రశంస పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్,మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు,ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ యువజన నాయకుడు బద్రు తదితులు తాహసిల్దార్ రమాదేవిని సత్కరించడం జరిగింది.

# బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ - పాలకుర్తి రహదారిలో ఉన్నపటేల్ గూడెం వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ -పాలకుర్తి రహదారిలో ఉన్నపటేల్ గూడెం వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని,దాదాపు 20 రోజుల నుండి ఆర్టీసీ బస్సులు నడవక కుందారం, కిష్టగూడెం,చీటూరుప్రజలు ప్రయాణికులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.తక్షణమే నిర్మాణ పనులు చేపట్టి బస్ సర్వీస్ నడిపే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి,తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గాడిపెల్లి యాకన్న,అమృతం వినయ్ కుమార్,గుగ్గిళ్ళ సోమరాజు , మెహరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# గానుగుపహాడ్ చీటకోడూర్ వంతెనలు నిర్మించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద చేస్తున్న 19 రోజు రిలే నిరాహారదీక్షలో జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ మాట్లాడుతూ జనగామ మండలంలోని వడ్లకొండ గానుగుపహాడ్ వద్ద



కొట్టుకుపోయిన కల్వర్టు వద్ద పిల్లర్ల వరకు ఆపిన వంతెన పనులు పూర్తి చేయాలని మరియు చీటకోడూర్ వద్ద భారీ వర్షాల కు గత సంవత్సరం కూలిపోయిన కల్వర్టు యొక్క టెండర్ లు పిలిచి బ్రిడ్జి పనులు ప్రారంభం చేయాలని అన్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం మరియు అధికారులు ఇప్పటికీ అయినా ప్రజల రవాణా కష్టాలు తీర్చాలి అని అన్నారు.అధికారులు,పాలకుల నిర్లక్షం ఇలాగే కొనసాగితే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.దీక్ష లో పాలకుర్తి పోతన సాహిత్య వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్,తెలంగాణ రాష్ట్ర గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,బాల్నె ఉమాపతి గౌడ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి,తెలంగాణ ఉద్యమ కవి గాయకులు మేడ సుధాకర్,రాగల్ల శ్రీహరి అడ్వకేట్,గండి శ్రీనివాస్ మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి,ఉమాపతి గౌడ్, భాను చందర్,వై.సంపత్, గంధమల్ల సదానందం,చెరుకూరి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సిద్ధులు గుట్ట జాతర



మన సాక్షి గొంతుక/శంషాబాద్రాజేందర్‌నగర్ నియోజకవర్గంలోని సిద్దులు గుట్టలో జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రద్ధాభక్తులతో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ పాల్గొని స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగమయ్యారు.జాతరలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్త, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గూడాల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక దర్శనం చేశారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ మడపతి నరేందర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు తీర్థప్రసాదాలు అందజేసి, షాలువాతో ఘన సత్కారం చేశారు.దేవస్థాన కమిటీ మాట్లాడుతూ ప్రతి ఏడాది జరిగే సిద్ధులు గుట్ట జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నాం" అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూసిద్ధులు గుట్ట జాతర మహోత్సవం ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక. భక్తులు ఇంత భారీ సంఖ్యలో రావడం సంతోషకరం. దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తాం" అని తెలిపారు.నాయకులు మాట్లాడుతూ"ఈ జాతరలో భక్తుల ఉత్సాహం అద్భుతంగా కనిపిస్తోంది. భవిష్యత్తులో ఇంకా గొప్పగా జరగడానికి సహకరిస్తాం" అని పాల్గొన్న నాయకులు అన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లాది వాసు హైదరాబాద్ మణికొండ ఏరియాలో నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.మల్లాది వాసు కుటుంబ సభ్యులను భట్టి విక్రమార్క అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



# ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం

రంగారెడ్డి, ఆగస్టు 18 (మన సాక్షి గొంతుక):రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సర్దార్ పాపన్నగౌడ్ గౌడ వృత్తిని కొనసాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి బహుజన రాజ్యం నిర్మించారని పేర్కొన్నారు. కులమత భేదాలు లేకుండా ప్రజలకు సమానాధికారాలు కల్పించేందుకు కృషి చేయడం ఆయన విశిష్టత అని అన్నారు.బీసీ విద్యార్థుల నైపుణ్యం పెంపు కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని, హాస్టల్ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ఓ సంగీత, బీసీ సంక్షేమ అధికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకులు మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మదాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా

మన సాక్షి గొంతుక న్యూస్/ మహమ్మదాబాద్ ప్రతినిధి: మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద తెలంగాణ తొలి బహుజన చక్రవర్తిగా గుర్తింపు పొందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి మరియు సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షుడు వేణు గౌడ్, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ కార్మికులకు రైన్‌కోట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, మాజీ ఎంపిటిసి రాధిక, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతయ్య గుప్తా, కమతం ప్రదీప్ రెడ్డి, డి. విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటయ్య, రాములు, యాదయ్య, సి. కేశవులు, నరేష్ గౌడ్, వినోద్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 18 హైదరాబాద్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బహుజన్ రిపబ్లికన్ సోషలిస్ట్ పార్టీ నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ నరిగే నరేందర్ పాల్గొని ఆయమాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మూడు దశాబ్దాల కిందనే అగ్రవర్ణాల లో వణుకు పుట్టించిన గొప్ప వ్యక్తి అని తెలియజేశారు 1650 ఆగస్టు 18న తల్లి సర్వమ్మ తండ్రి ధర్మన్న గౌడు లకుపాపన్న జన్మించాడు అప్పటి జాగీరు జమీందారుల కింద నలిగిపోతున్న పేద ప్రజలను చూసి ఆయన తిరుగుబాటు చేశారు కళ్ళు గీసి అమ్మితే మన బతుకులు మారవు అని ఆ రోజుల్లోనే అన్ని కోటలను కైవసం చేసుకున్న గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని డిమాండ్ చేశారు అప్పుడే బహుజనులకు రాజ్యం రావాలని దృఢ సంకల్పంతో పనిచేసిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని తెలియజేశారు కాబట్టి ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు బహుజన రాజ్యం కోసం పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె శ్రీనివాసులు సి పి యు ఎస్ ఐ పార్టీ కామ్రేడ్ కొమ్ము రాము బాలరాజు నాగయ్య గోపాలు అశోకు శ్రీనివాస్ వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. సోమవారం వినాయక మండపాల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, గణపతి మండపాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలన్నారు. శోభాయాత్ర జరిగే రహదారుల్లో గుంతలు పూడ్చి మరమ్మతులు చేయాలని, విగ్రహాల తరలింపులో ఆటంకం లేకుండా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు.అదేవిధంగా ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అగ్ని మాపక, వైద్య, విద్యుత్ తదితర సిబ్బంది చేపట్టాల్సిన పనులపై సూచనలు చేశారు. పట్టణ ప్రధాన కూడళ్లలో లైట్ల ఏర్పాటు, మండపాల వద్ద కరెంట్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు దేవేందర్, ఏఈ ప్రదీప్ కుమార్, మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం19 ఆగస్టు 2025



## లింగం ధనలో పోచమ్మ భువనాల మహోత్సవం అంగరంగ వైభవంగా

### తొలి పోతురాజు బోనం సమర్పించిన రాజమోని కుటుంబం

షాద్‌నగర్, ఆగస్టు 18 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం లింగం ధన గ్రామంలో సోమవారం సాయంత్రం పోచమ్మ తల్లి భువనాల మహోత్సవం జరగ్గా అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు డప్పుల వాయిద్యాలతో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొని, తల్లికి బోనాలు సమర్పించారు.మొదటి పోతురాజు బోనంను రాజమోని మధుసూదన్ గౌడ్ కుటుంబం సమర్పించగా, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయ బోనాల నృత్యాలతో పోచమ్మ తల్లిని ఆరాధించారు.పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ %–% "ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లి బోనాలు గ్రామ ప్రజలందరినీ ఒక్కచోట చేర్చే ఆధ్యాత్మిక పండుగ. తల్లిదేవి ఆశీస్సులతో గ్రామం శాంతి, సౌఖ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.



## ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మండలంలోని కొప్పోలు, మోసంగి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం సీట్లు పంపిణీ చేశారు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు అయితే గోని వెంకటేశం గౌడ్, పందుల రమేష్ గౌడ్ బోయపల్లి సైదులు గౌడ్ బలుగూరి లక్ష్మయ్య గౌడ్ అయితే గోని నారాయణ గౌడ్ లింగయ్య గౌడ్ బల్గూరి శంకర్ గౌడ్ మండాది సైదులు గౌడ్, బిక్షం గౌడ్, రామచంద్ర గౌడ్, అంజి గౌడ్,భాస్కర్, గణేష్,పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఆగస్టు 18 మన సాక్షి గొంతుకఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని నర్సరీ వద్ద శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ చేశారు,సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ,ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,లోడి రోహిణి,కొల్లోజు లక్ష్మి,యాస వరలక్ష్మి,పద్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు,



## హరిదీప్ రెడ్డి నానమ్మ మృతిసంతాపం తెలిపిన సునీత మహేందర్ రెడ్డి

ఆగస్టు18 మన సాక్షి గొంతుకఆత్మకూరు (ఎం)మండలం సింగారం గ్రామంలో కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ కొప్పుల రమణమ్మ మృతి చెందారు,వారి మృతికి చింతిస్తూ మాజీ ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,జిల్లా నాయకులు కోరే బిక్షపతి,స్థానిక మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ,ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,గడ్డం దశరథ గౌడ్, సోలిపురం అరుణ, ఉపేందర్ రెడ్డి,లగ్గాని రమేష్ గౌడ్, తిరుమల్ రెడ్డి,ప్రతి కంఠం శాంతన్ రాజు,చుంచు నాగరాజు,గజ్జెల్లి శంకర్,ఎండి అజీముద్దీన్,గజ్జెల్లి మహేష్, బిఆర్ఎస్ మండల నాయకులు సింగారం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



## బొడ్రాయి భూలక్ష్మి మహాలక్ష్మి పోచమ్మ విగ్రహం ప్రతిష్ట మహోత్సవం

మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని// కార్పొరేషన్ ఏరియా ప్రజలతో సన్నిహితంగా ఉంటూ ప్రతి ప్రాంతంలోని సాంప్రదాయ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ స్థానిక కాశి పల్లె. డివిజన్ గ్రామంలో వేద పండితులు మురళీధర్ శర్మ పూజారి.జరిగిన బొడ్రాయి మహాలక్ష్మి, భూలక్ష్మి మరియు పోచమ్మ విగ్రహ స్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. మనాలి ఠాకూర్ విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేసి, గ్రామ ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం మరియు అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం మనాలి ఠాకూర్ గారు మాట్లాడుతూ %–"మనం చేసే పూజలు, సంప్రదాయాలు ప్రజల ఐక్యతను, మనసుల బలాన్ని పెంపొందిస్తాయి. దేవతల కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, సిరిసంపదలతో అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. నేను కూడా మీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాను" అని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మనాలి ఠాకూర్ తమ ధన్యవాదాలు తెలిపారు.



## బహుజన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 18 హైదరాబాద్ బహుజన నాయకుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి లో ఘన నివాళులు అర్పించిన బహుజన నాయకులు బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు బహుజన దీరుడు గోల్కొండ ఖిల్లాను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి కార్యక్రమం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో నిర్వహించగా కార్యక్రమానికి హాజరైన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూతెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు దొరల అరాచకాలు మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన సర్వారాయ్ పాపన్న గౌడ్ చరిత్ర పురుషుడని ఆయన అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్,ను స్ఫూర్తిగా తీసుకొని సమాజం ముందుకు వెళ్లాలని కేవలం పిడికెడు మంది సైన్యంను సమీకరించి గోల్కొండ కోట రాజధానిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన ధీరుడు సర్వాయి పాపన్న అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూసర్వాయి పాపన్న గౌడ్ తొలి బహుజన చక్రవర్తి అని స్వాతంత్ర సమరయోధులు బహుజనులు అందరిని ఐక్యం చేసి రాజ్యాధికారం కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి అని ఆయన ఆశయ సాధన కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రజలు రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు సర్వాయి పాపన్న గౌడ్ నిరుపేద కుటుంబంలో పుట్టి నప్పటికీ గోల్కొండ కోట రాజుగా పరిపాలించడం ఎంతో గర్వించదగ్గ విషయమని బహుజన రాజ్యం కోసం సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చేయడం జరిగిందని సర్వాయి పాపన్న గౌడ్ కన్న కలలను ఆయన ఆశయ సాధన కోసం బహుజనులంతా ఏకం కావాలని బహుజన రాజ్యం కావాలని ఆయన కోరారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, కొప్పు రామకృష్ణ సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున కరుణాకర్ పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 18 హైదరాబాద్ సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా యోధుడు"సర్దార్ సర్వాయి పాపన్న నిజమైన ప్రజా యోధుడు అని,కుల, మత, వర్గ భేదాలు లేకుండా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న స్ఫూర్తి చిరస్థాయి అని,ఆయన ధైర్యసాహసాలు ఈ రోజు కూడా మనందరికీ స్ఫూర్తిదాయకం అని,పాపన్న గారి ఆత్మస్ఫూర్తి ప్రజల్లో న్యాయం,సమానత్వం కోసం పోరాడే తపన కలిగించాలి అని ఆయన అన్నారు.



## మరకత లింగేశ్వరుడి సేవలో విశ్రాంత గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్‌పల్లి మండల పరిధిలోని 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం విశ్రాంత గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో కలిసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు సాయిశివ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో వీరేష్, ప్రమోద్, హనుమంతు ఉన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్
బోనకల్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతివేడుకలను ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలోని వైయస్ఆర్ నర్సింహ గౌడ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సర్వాయి ఆశయ సాధన కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు గౌడ్ పిలుపు నిచ్చారు. యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాబిన్ హుడ్ అని తన జీవిత మొత్తం సామాజిక న్యాయం,సమానత్వం కోసం పోరాడిన ధీరుడిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని,చట్టాలు లేని సమయంలోనే సమానత్వం, హక్కుల కోసం పోరాడిన యోధుడు అని అన్నారు.దాదాపు 12,000 మందితో సైన్యం కూడగట్టి గెరిల్లా యుద్ధ వ్యూహాలతో జమీందార్లు, సుబేదార్లపై దాడులు చేసి,దోపిడీ సొమ్మును పేదలకు పంచాడు అని ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదా నాయక్,గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి, కోశాధికారి గాలి రాము గౌడ్,టీడీపీ నాయకులు నందమూరి సత్యనారాయణ,గౌడ సంఘం నాయకలు బండి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీనివాసరావు,టేకులపల్లిసంభయ్యా,బొబ్బిళ్ళనరసింహారావు,కృష్ణయ్య,అంజి,ధర్మ,పవన్,రాము,మల్లేష్,వెంకటేష్,శ్రీకాంత్,అనిల్,అభి తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ గేట్ దగ్గర సోమవారం రాజన్న ఫ్యామిలీ రెస్టారెంట్,ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నఎమ్మెల్సీ నీలికంటి సత్యం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాల పల్లి గురునాథ్ రెడ్డి. ఈ సందర్భంగా ఫ్యామిలీ రెస్టారెంట్ యజ మానులు,నీలశివరాజ్ గౌడ్, నాగరాజు,కలిసి ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో జెనిగే వెంకటేష్ యాదవ్,కావాలి బుగ్గరాములుముదిరాజ్,ఎద్మ నరేందర్ రెడ్డి కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, మాధగోని జంగయ్య గౌడ్,దూసారి బాల శివుడు గౌడ్ నీలలింగంగౌడ్,లొంగరియాదగిరి,పాలగుర్లశేఖర్ గౌడ్,తాళ్ళశ్రీనివాస్ గౌ డ్,తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షంతో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

## ఇబ్బంది పడ్డ కార్మిక కుటుంబాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, ఆగస్టు 18.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో క్యా తన్ పల్లి మున్సిపాలిటీ లో ఆదివారం రాత్రి నుండి ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షానికి క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పలు కాలనీలు జలమయమయ్యాయి. పుర పరిధి లోని సూపర్ బజార్ నుండి శివాజీ నగర్ వెళ్లే రహదారి ప్రాంతంలోని మోరి సమీపంలోని ఇండ్లలోకి నీరు చేరడంతో ఇంటిలోనీ సామాగ్రి నీళ్లలో మునిగింది. సమాచారం అందుకున్న మునిసిపాలిటీ కమిషనర్ గద్దె రాజు, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ లు స్థలాన్ని పరిశీలించి జెసిబి సహాయంతో నీటిని త్వరగా కిందికి వెళ్లే ప్రయత్నం చేయించారు. మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో నీరు ఇండ్లలోకి చేరడంతో మునిసిపాలిటీ అధికారులు స్పందించి నీటిని కాలువల్లోకి మళ్ళించే విధంగా ప్రయత్నాలు చేశారు. ఆర్కే వన్ మోరీ ప్రాంతంలో విపరీతమైన నీరు రావడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. సింగరేణి క్వార్టర్స్ లోకి నీరు చేరడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని మున్సిపాలిటీ అధికారులు, సింగరేణి అధికారులు కోరారు. భారీ వర్షం కారణంతో పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు యజమాన్యాలు సెలవులు ప్రకటించాయి.

## మురికివాడగా మారినా గోవిందాపురం

# (ఎల్) ఎస్సీ కాలనీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం గ్రామ ఎస్సీ కాలనీ భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు,ఇండ్లలో వినియోగించుకునే నీరు డ్రైనేజీ కాలువలు నిండిపోయి ఎస్సీ కాలనీ వాసులు నివసిస్తున్న ఇండ్ల చుట్టూ చెత్తాచెదారాలతో,మురికి నీరు చేరాయని అన్నారు.ఈ మురికి నీళ్ల లో ఉన్న చెత్త దుర్వాసన,దోమల వల్ల జ్వరం,డెంగ్యూ, మలేరియా,కలరా వంటి అనారోగ్యాలకు గురి అయ్యే చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారి ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా అనారోగ్యాలతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నామని ,మండల అధికారి ఎంపీఓకి,ఎంపీడీవో కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మండల అధికారులు ఏమి పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారనీ,దళితులంటే అధికారులకు ఇంత చిన్నచూపు గా చూస్తున్నారని తెలిపారు. ఈ సమస్య పై ఖమ్మం జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే ఈ మురికి నీళ్లను బయటికి తరలించే మార్గాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన

# కాంటెస్ట్ కార్పొరేటర్ చిప్ప వెంకటేశ్వర్లు



మనసాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి కొండా మురళీ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు 23వ డివిజన్ కొత్తవాడలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు చెలిమల్ల విజయలక్ష్మి-సదానందం గార్ల ఖాళీ స్థలంలో ముగ్గు పోసి ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో 23వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ గొండ రజిత-శ్రీనివాస్,ఎండి అంజద్ లతో కలిసి ప్రారంభించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత 23వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్,కొలిపాక మదనయ్య,తాటిపాముల నర్సయ్య,ఆనందం సదానందం తదితరులు పాల్గొనడం జరిగింది.





# శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.అంతకముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంలో ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని తయారు చేయడమే

# బిఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంరంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇబ్రహింపట్నం, మంచాల, యాచారం అబ్దుల్లాపూర్ మెట్ మండలాలు, యంజాల్, ఆదిభట్ల,మున్సిపాలిటీ పరిధిలోని 44 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ,టోర్నమెంట్ నిర్వహణ తోపాటు మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్, తదితర వ్యసనాలకు బానిసలు కాకుండా మానసిక, శారీరక దృఢత్వం,ఉత్సాహం, సమాజంలో వాటి చేదు ఫలితాలపై అవగాహన కల్పించడానికి పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. దానితో పాటు తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం నియోజక వర్గం నుండి1050 మంది విద్యార్థులు 70 మంది ఉపాధ్యాయులు, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు100 మంది తో కలిసి డ్రగ్స్ రహిత ర్యాలీ నిర్వహించారు. అందరిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఈ మధ్యల డ్రగ్స్ , ఆన్లైన్ గేమ్స్ లకు బానిసలుగా మారి అనవసరంగా జీవితాన్ని బుగ్గిపాలు చేసుకుంటున్నారని, అందరం అలాంటి వారిని నిరోధించడం మన అందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు క్రీడతో ఎన్నో రకాలుగా లాభాలు పొందవచ్చని,శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, గెలుపు ఓటములపై జీవితంలో ముందుకు వెళ్లే విధంగా దోహదపడతాయని అన్నారు. విజయం సాధించిన టీం లకు బహుమతులు ప్రదానం చేశారు. పీడీ, పిఈటిల తరపునుంచి బిఆర్ ఆర్ ఫౌండెషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి కి జ్ఞాపకం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల, వందమంది ఉపాధ్యాయులు, పీఈటీలు,1050 మంది విద్యార్థులు తమ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ సూర్యతేజ, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, నరసింహారెడ్డి, రామ్ రెడ్డి, సురేందర్ రెడ్డి,శ్రీరాముల యాదవ్, బోసు పల్లి మోహన్, నరాల అజయ్, నరాల వెంకటేష్, నరాల సురేందర్, బోసు పల్లి హరి, బోసుపల్లి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, సురేష్, గిరిధర్, రామ్ రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్, సుశీల, రాజు, కార్యక్రమా నిర్వాహకులు రంగారెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి,నియోజకవర్గం నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు బి ఆర్ ఆర్ ట్రస్టు మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు చేయడం దారుణం

## సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి : సిర్పూర్ కాగజ్ నగర్, ఆగస్టు 18.కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కాగజ్నగర్ అటవీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబును సోమవారం గృహనిర్బంధం చేసిన కాగజ్ నగర్ పోలీసులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ.... ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోడు రైతులను అరెస్టు చేసి వందలాది కిలోమీటర్ల దూరంలో వారిని వేరువేరు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని ఆరోపించారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని, శాంతియుత నిరసనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోడు రైతులతో కలిసి ఫారెస్ట్ అధికారులపై ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకెళ్తామని, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు, ఫారెస్టు అధికారులు కూడ బలుక్కుని పోడు భూములు గుంజు కోవాలని చూస్తున్నారని, వారి ఆటలు సాగవని అన్నారు.



# కార్మికుల ఆరోగ్యమే సింగరేణి ధ్యేయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 18.సింగరేణి సంస్థలో పనిచేసే అధికారుల, కార్మికుల, వారి కుటుంబ సభ్యుల, రిటైర్డ్ కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సాధించిందని కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ అన్నారు. రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కార్మికుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు జిఎం తెలిపారు. అనంతరం జిఎం దేవేందర్ మాట్లాడారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై దృష్టి సారిస్తూనే కార్మికుల ఆరోగ్యం పై యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, కార్మికుల ఆరోగ్యమే సింగరేణి ధ్యేయం అన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల నుండి కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, యూరాలజిస్ట్, గ్యాస్ట్రో వైద్య నిపుణులను రామకృష్ణాపూర్ ఆస్పత్రికి ప్రత్యేకంగా రప్పించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య పరీక్షలలో సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఫిట్ సెక్రటరీలు నాగేంద్ర బట్టు, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 18 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జన్మదిన వేడుకలు వివిధ మండల గ్రామాల గౌడ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది. వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టినటువంటి వ్యక్తి కుటుంబానికి చేస్తే ఏమి వస్తుంది నా కుల బంధువులకు చేస్తే నా పేరు ఉంటుందని ఆ రోజులనే యుద్ధాలు చేసిన వ్యక్తి, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సర్దార్ పాపన్న చరిత్ర తెలుసుకొని అధికారికంగా చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం ప్రభుత్వం జన్మదినం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము .ఇప్పుడు ఉన్న ప్రభుత్వం నిన్ననే ప్రకటించిది సర్వాయిపేట ఏరియాలో అక్కడ ఉన్న కోటని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం ఐదు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగినది.ట్యాంకు బండ్ మీద ఆయన విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించినది. స్థల పరిశీలన కూడా చేయడం జరిగినది. అని అన్నారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మండల గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు, రాష్ట్ర నాయకుడు కిషన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగినది.

# మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి:మందమర్రి, ఆగస్టు 18. సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డీ ఎన్. బలరాం ఆదేశాల అనుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మందమర్రి ఏరియాలోని కె కె ఓ సి పి గని లో ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.విజయ ప్రసాద్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులైన



బాలాజీ భగవతి జా (డి.జీ.ఎం ఈ అండ్ ఎం), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ డీ.జీ.ఎం (ఎఫ్ అండ్ ఏ),ఎస్. శ్యాంసుందర్ (పర్సనల్ మేనేజర్) కె. కిరణ్ కుమార్, ఎస్.ఇ,(ఐ.ఈ) , మందమర్రి ఏరియ కేకే ఓ సి పి గని మొదటి, రెండవ, మూడవ షిఫ్ట్ ల లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్టెంటల్ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, ఓపెన్ కాస్ట్, భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు.గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఎంఓ ఏఐ , ఎస్. రమేష్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి,ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం (ఎఫ్ అండ్ఏ), ఎస్.శ్యాంసుందర్ (ఏరియా పర్సనల్ మేనేజర్),కె. కిరణ్ కుమార్, ఎస్.ఇ,(ఐ.ఈ), కేకే ఓ సి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య , కేకే ఓ సి పి ఇన్చార్జ్ మేనే,జర్ శ్రీధర్ గౌడ్ ,సంక్షేమ అధికారి సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.



### కసాన్ పల్లి విద్యార్థులకు దాతలద్వారా

## స్పోర్ట్స్ దుస్తువులు పంపిణీ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 18 మెదక్ జిల్లా చేగుంట మండలంలోని కసాన్ పల్లి గ్రామము లో గల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి,విద్యార్థుల ప్రతిభకు ముగ్దులై విద్యార్థులకు ఏదైనా సహాయం చేయాలని ముందుకొచ్చారు గజ్వెల్ కేంద్రంగా పనిచేసే స్వామి వివేకానంద సేవా సమితిసభ్యులు. కసాన్ పల్లి పాఠశాల ప్రైవేట్ పాఠశాలల కంటే బ్రహ్మాండంగా పనిచేస్తుందని కొంతమంది ఉపాధ్యాయ మిత్రుల ద్వారా తెలుసుకున్న సొసైటీ సభ్యులు ప్రధానోపాధ్యాయురాలు సంగీతను సంప్రదించి విద్యార్థుల అవసరాలు ఏమి ఉన్నాయో చెప్పండి మేము ఎంతో కొంత సహాయం చేస్తాం అని అడగడం జరిగింది.ప్రధానోపాధ్యాయురాలు సంగీత సూచన మేరకు సొసైటీ సభ్యులు అందరూ కలిసి పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే సుమారు రూ.20 వేల విలువ గల స్పోర్ట్స్ దుస్తులను ఈ రోజు ప్రధానోపాధ్యాయురాలు సంగీత ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ఎం సంగీత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు ఉచితంగా అందించిన స్వామి వివేకానంద సేవా సమితి సభ్యుల దాతృత్వాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సచిన్,మహేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,అబ్దుల్ కరీమ్, హరీష్ రెడ్డి,శ్రీమతి నిఖిల రెడ్డి తో పాటు ఉపాధ్యాయుడు రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి,రాజిరెడ్డి,భాగ్య,శోభారాణి, నాగులు,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



## గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం మన పూర్వికుల ఆచారం

### : ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ?

మన సాక్షి గొంతుక. షాద్‌నగర్‌కేశంపేట : గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన పూర్వీకుల సంప్రదాయ ఆచారం అని, బోనాల సమర్పణ ద్వారా అమ్మవారు శాంతించి ప్రజలను అంటువ్యాధుల నుండి రక్షిస్తారని మనందరి విశ్వాసమని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కేశంపేట మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్నారు. అమ్మవారి బోనాల ఊరేగింపులో భక్తులతో కలిసి నడిచి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.? స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షం ?ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, పోమల్‌పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, లింగందన మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్తా, నాగిళ్ల వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, మురళి, సతీష్, నక్క గోపాల్, పిల్లి అమరేష్, బైకని శేఖర్, దశరథ్ తదితరులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 'ప్రజాభద్రత పోలీసు బాధ్యత'

మన సాక్షి గొంతుక న్యూస్/ మహమ్మదాబాద్/ గండీడ్ : మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమాజంలో నేరాల నివారణ, చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా 'ప్రజాభద్రత%-%పోలీసు బాధ్యత' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండీడ్ గ్రామంలోని విశ్వభారతి జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. సోమవారం (ఆగస్టు 18) నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సురక్ష పోలీసు కళా బృందం పాటలు, నాటకాలతో విద్యార్థులను ఆకట్టుకుంది. అలాగే, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం మరియు షీటీమ్ సభ్యులు మాటలతో సమాజంలోని వివిధ సమస్యలపై వివరణాత్మకంగా చర్చించారు. స్కూళ్లు, కాలేజీలు, గ్రామాలు, పట్టణాలు మరియు మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సురక్ష పోలీసు కళా బృందం, షీటీమ్ మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సభ్యులు పాల్గొన్నారు.

### గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా

## కార్యదర్శిగా పి ముకుందం గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా చేవెళ్ల మండల గొల్లగూడ గ్రామానికి చెందిన పి ముకుందం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షులు రేవట్ల మల్లేష్ గౌడ్.. ముకుందం గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. మండల అధ్యక్షుడిగా బొబ్బిలి కుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడిగా అలిమెల శేఖర్ గౌడ్ లకు రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముకుందం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి గౌడ కులస్తులకు సంబంధించిన పథకాలను వారికి చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కు ముకుందం గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టు శ్రీపాల్ కి తంగడపల్లి అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఘన సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం ఆలయం కొరకు కృషిచేసిన జర్నలిస్ట్ శ్రీపాల్ ను ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, షాబాద్ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు




మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//నిర్వహణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , పలు మంత్రులతో కలిసి పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ తెలంగాణ గౌరవాన్ని గగనాన్నంటించిన, సామాజిక సమానత్వానికి కరగూటిగా నిలిచిన ప్రజా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి వేడుకలు ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య వేడుకలు హైదరాబాదులో నిర్వహించబడ్డాయి, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు, పలు శాఖల మంత్రులు, సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు .ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ కూడా ప్రత్యేకంగా హాజరై, పాపన్న ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన అంకితభావం గురించి ప్రస్తావించారు

### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు 375

## జయంతి ఉత్సవాలు...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ ఆగస్టు 18.తొర్రూరు పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు వెలకట్టలేనిదని కేవలం గౌడ కులస్తులకు కాకుండా సమాజం కోసం ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, కె ఎస్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్, అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, ఎస్ఎస్పీజి అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, కంట మహేశ్వర సంఘంలో గౌరవాధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్, అధ్యక్షులు నిమ్మల శేఖర్, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొమ్మెర వినోద్ గౌడ్, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, టౌన్ యువజన అధ్యక్షుడు బొమ్మ గాని మనోజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా

## బహుజన కవి సమ్మేళనం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన 'బహుజన కవి సమ్మేళనం'నిర్వహించారు.తొలుత సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులు కవితలను వినిపించారు.ఈ కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కవులు కళాకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జి.కృష్ణ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర,వారు చేసిన పోరాటం,పాపన్న కట్టిన కట్టడాలు మొదలగు అంశాల మీద ప్రసంగించారు.ఈ కవి సమ్మేళనంలో కవులు లగిశెట్టి ప్రభాకర్,పెట్లోజు సోమేశ్వరా చారి,అయిలా సోమ నరసింహచారి,మాన్యపు భుజేందర్,పొట్టబత్తిని భాస్కర్,చిలుమోజు సాయికిరణ్,అంకాల సోమయ్య,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,డాక్టర్ వేముల సదానందం,రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పాక్షికంగా కూలిన ఇండ్లు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 18 మెదక్ జిల్లా చేగుంట మండలంలో పలు గ్రామాలలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొన్ని పెంకుటిన్లు, పూరి గుడిసెలు పాక్షికంగా కూలి దెబ్బతిన్నాయి, ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగలేదు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇల్లు దెబ్బ తినడంతో పిల్లల్లో నివసిస్తున్న ప్రజలు కొంత ఇబ్బంది పడ్డారు. మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన ఏలూరు లక్ష్మి, చిన్న శివనూర్ గ్రామానికి చెందిన కుమ్మరి బాలవ్వ, చిటోజి పల్లి గ్రామానికి చెందిన ఎగ్గడి బిక్షపతి, ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన బేగంపేట బాలవ్వ, కసన్ పల్లి గ్రామానికి చెందిన కానుగంటి నరసయ్య, మక్క రాజుపేట గ్రామానికి చెందిన బుర్ర దేవమ్మ, ఎర్ర గొల్ల శివులు, వీరి పెంకుటిన్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి, మండల ఎంపీడీవో చెన్నారెడ్డి వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత గ్రామాల పంచాయతీ సెక్రెటరీ ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని తెలిపారు.



భారీ వరద వస్తుండడం తో నాగార్జున సాగర్ డ్యాం

# 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

నాగార్జున సాగర్ భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద పోటెత్తుతోంది. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585.90 అడుగుల మేర నీరు వచ్చి చేరింది.దీంతో అధికారులు 26 క్రస్ట్ గేట్లను ఐదడుగుల మేర పైకెత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులోకి 2,52,341 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ఔట్ ఫ్లో 2,45,894 క్యూసెక్కులుగా ఉంది.

# ఘోర రోడ్డు ప్రమాదం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండల పరిధిలోగల సిరిపురం గ్రామానికి చెందిన కనకపుడి నరసింహారావు ( 55) తన కూతురు నాగమణితో మధిర వెళుతుండగా స్థానిక కృష్ణాపురం చందన డెవలపర్స్ ఫ్లాట్స్ దగ్గర కారు యాక్సిడెంట్ లో మృతి చెందారు.తన కూతురు నాగమణికి కాళ్లు చేతులు విరగడంతో 108 సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతుకు యూరియా టోకెన్లు అందజేసిన

## మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 18 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం రైతు ఆగ్రో సేవా కేంద్రం 2 కి యూరియా 560 బస్తాలు రావడంతో రైతులు ఉదయం నుండే వర్షాన్ని లెక్కచేయకుండా క్యూలో నిలబడి యూరియా పొందేందుకు సిద్ధపడ్డారు. మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ రైతులకు టోకెన్లను అందజేశారు. ఒక రైతుకు రెండు యూరియా బస్తాలు చొప్పున రైతులకు డీలర్ అందజేశారు. సుమారు క్యూలైన్లో 400 వరకు రైతులు ఉన్నారు. రైతులకు సకాలంలో మండలం పరిధిలో యూరియా అందుతుంది. రైతులు క్యూ లైన్ లో నిలబడి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ అధికారులు ప్రత్యేక చొరవ చూపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.





## నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన ఎమ్మెల్యే

# డా.పాల్వాయి హరీష్ బాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి:సిర్పూర్ కాగజ్నగర్, ఆగస్టు 18.కాగజ్ నగర్ పట్టణంలోని తన నివాసంలో దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జీవో నంబర్ 49 ను రద్దు చేసి పొడు భూముల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యను పరిష్కరించేంత వరకు దీక్ష విరమించబోమని వెల్లడించారు.

# పెద్దమ్మ, పోచమ్మ అమ్మవార్ల దీవెనలతో సుభిక్షంగా ఉండాలి

## బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజనాయక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:పెద్దమ్మ, పోచమ్మ, అమ్మవార్ల దీవెనలతో



గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజనాయక్ వేడుకున్నారు.యాచారం మండలం పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఆదివారం పెద్దమ్మ, పోచమ్మ బోనాలు వైభవంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగను సాంప్రదాయంగా, మహిళలు భక్తిశ్రద్ధలతో, బోనమును కుదించి పూలతో అలంకరించి పూజిస్తారు. బోనాల ఊరేగింపులో డప్పు, డోలు వాయిద్యాల మధ్య పోతురాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలతో, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ, పోచమ్మ, అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ ,పోచమ్మ, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి, రైతులు, సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను



వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు మూడెడ్ల వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కొంగళ్ల జోగిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కంబాలపల్లి మల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొండాపురం శ్రీశైలం, గౌర శేఖర్, నర్రె భాష, ఏంజాల చంద్రకాంత్, కందికంటి రాందాస్, కారోబార్ నూకం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న

# ఎమ్మెల్యే కుందురు జై వీర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

పెద్దవూర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్ హాజరై విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఎమ్మెల్యే గర్నెకుంట గ్రామంలో త్రాగునీటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలను గమనించి వాటర్ ప్లాంట్ ని వెంటనే ప్రారంభించిన ఎమ్మెల్యే వేల్మగుడం గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్ని కార్యక్రమాలకు విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు,మండల నాయకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి తో కలిసి హాజరైన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇళ్లు...

## దుబ్బాక నియోజకవర్గంలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం..అంగరంగా వైభవంగా గృహ ప్రవేశం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 18ముఖ్యఅతిగా పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి నార్సింగ్ మండలం వల్లూరు గ్రామంలో చెన్నం పద్మ-జనార్ధన్ దంపతులు ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు..ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మహమ్మద్ రియాజ్,కి ఇందిరమ్మ ఇళ్ళను వేగవంతంగా పూర్తి చేసినందుకు శాలువాతో సత్కరించారు..ఇట్టి కార్యక్రమంలో నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,పాష, సోలిపేట ప్రసాద్ రెడ్డి, గంట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి పరిశీలించిన

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు18 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)బీర్పూర్ మండలంలో ఎడతెరపలేని వర్షాలు కురుస్తున్న కారణంగా సోమవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తుంగూరు కండ్లపల్లి బ్రిడ్జ్ పరిశీలించారు.బ్రిడ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అనంతరం గ్రామాల్లోని పరిస్థితి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ రమేష్ , సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంద్ర రాంచంద్ర రెడ్డి,సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు , వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, తాజా మాజీ సర్పంచ్ జితేందర్,ఆకుల రాజిరెడ్డి,ఏఎంసి డైరెక్టర్ జోగి రెడ్డి,శేఖర్,మల్లారెడ్డి,రాజన్న గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీ ప్రకారం పెన్షన్లు పెంచాల్సిందే



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత గీత కార్మికులకు పెన్షన్లు పెంచుతానని చెప్పి 20 నెలలు గడుస్తున్న నేటికీ అమలు కాకపోవడంతో సోమవారం మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సదస్సును యాచారం మండల కేంద్రంలో గల డి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో సదస్సు జరిగింది. పెన్షన్లు పెంపే లక్ష్యంగా సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో లక్షలాదిమంది పెన్షన్ దారులతో చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన పేరుతో గ్రామ గ్రామాన తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, నరేందర్ మాదిగ ఎలీషా మాదిగ, ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇంజన్ వెంకటస్వామి మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్ ప్రచార కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాములు, మహమ్మద్ సలీం మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షురాలు రేణుక,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ కృష్ణ మాదిగ బండిమీద కృష్ణ మాదిగ అంజయ్య మాదిగ బోడ అభయ మాదిగ కంబాలపల్లి సాయిలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.